

రంజాన్ వేళలు

ఇఫ్తార్ 6:29 సహర్ 4:57

(మంగళవారం సాయంత్రం) (బుధవారం ఉదయం)

వాస్తవాలకు చిరునామా 'ఆంధ్రజ్యోతి'

- 22 ఏళ్లుగా బహుమతులు ఇవ్వడం అభినందనీయం
- 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక వాస్తవాలను నిక్కచ్చిగా చెప్పి పాఠకులను ఆకట్టుకుంటోందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్, బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠకుల నుంచి వచ్చిన కూపన్లలో నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ బహుమతి బైక్‌ను ఎన్టీపీసీ రామగుండంకు చెందిన శ్వేత శ్రీహర్ష గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి రిఫ్రిజిరేటర్‌ను గోదావరిఖనికి చెందిన గొడుగు శివకృష్ణ, తృతీయ బహుమతి ఎల్‌ఈడీ టీవీని కరీంనగర్ కశ్మీరుగడ్డకు చెందిన అన్వర్ హుస్సేన్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం లక్కీ డ్రా నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు వంద మందికి కన్సోలేషన్ బహుమతులను అందించడం అభినందనీయమన్నారు. బహుమతులు అందుకున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతో ఫోన్‌లో మాట్లాడగా వారు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. డ్రాకు 20 వేలకు పైగా కూపన్లు వచ్చాయంటే పాఠకుల్లో 'ఆంధ్రజ్యోతి'కి ఉన్న ఆదరణ తెలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అడ్వర్టయిజ్ మెంట్) దండ జనార్దన్‌రెడ్డి, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సందవేని శ్రీనివాస్, డిప్యూటీ సర్క్యు లేషన్ మేనేజర్ పాపారావు, సిబ్బంది బొంగోని శ్రీనివాస్, జె రాజేందర్, శ్రావణ్ కుమార్, గజవాడ ఆంజనేయులు, అయిలేని సురేందర్‌రెడ్డి, బిట్ల లక్ష్మణ్, ఎండీ షకూర్, దాడి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.



డ్రా తీస్తున్న కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పక్కన బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సిబ్బంది

కన్సోలేషన్ బహుమతుల వివరాలు 7లో..



ప్రథమ బహుమతి విజేతతో మాట్లాడుతున్న కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

ఆంధ్రజ్యోతిలో వార్తలు బాగుంటాయి

- అన్వర్‌హుస్సేన్, కరీంనగర్, తృతీయబహుమతి విజేత



ఆంధ్రజ్యోతి దినపత్రిక యాజమాన్యం పాఠకుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న లక్కీ డిప్ కార్యక్రమంలో ఈసారి నాకు థర్డ్ ప్రైజ్ ఎల్‌ఈడి టీవీ రావడం సంతోషంగా ఉంది. నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో పాన్‌షాప్ నిర్వహిస్తూ ఉంటాను... ఆంధ్రజ్యోతిలో వార్తలు చాలా బాగుంటాయి... డ్రాలో బహుమతి గెలుచుకోవడంతో మరింత అభిమానం పెరిగింది.

ఆనందంగా ఉంది...

శ్వేతశ్రీహర్ష, ప్రథమ బహుమతి విజేత, ఎన్టీపీసీ



నేను ఐదు సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి చందాదారుగా ఉన్నాను. క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతిని చదువుతాము. డ్రాలో నాకు ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. పాఠకులకు బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతి చదువుతా..

- గొడుగు శివకృష్ణ, ద్వితీయ బహుమతి విజేత, గోదావరిఖని



ఆంధ్రజ్యోతి కార్, బైక్ రేసులో రెండో బహుమతి రావడం ఆనందంగా ఉంది. నేను 'ఆంధ్రజ్యోతి'ని క్రమం తప్పకుండా చదువుతాను.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షం వల్ల నష్టపోయిన నియోజకవర్గంలోని రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సోమవారం హైదారాబాద్ అసెంబ్లీ హాల్లోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే కలిసి పంట నష్టం, రైతులకు పరిహారం చెల్లింపుపై వినతిపత్రం అందజేశారు. ఈ నెల 21న కురిసిన వర్షం వల్ల నియోజకవర్గంలోని 2 మండలాల్లోని 11 గ్రామాల్లో 1035 మంది రైతులకు చెందిన వరిపంట దెబ్బతిందని, 6 మండలాల్లోని 28 గ్రామాల్లో 828 మంది రైతులకు చెందిన 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని వివరించారు. అలాగే 30 మంది రైతులకు సంబంధించి 20 ఎకరాల్లో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. వ్యవసాయ అధికారులతో పంటనష్టం సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించానని చెప్పారు. 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంటలు నష్టపోయారని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీఎంను ఎమ్మెల్యే కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్



ఆశా కార్యకర్తలను కస్టడిలోకి తీసుకున్న ధర్మారం పోలీసులు

పెద్దపల్లి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ నిరసన కార్యక్రమానికి వెళుతున్న ఆశా వర్కర్లను జిల్లా వ్యాప్తంగా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్లకు తరలించారు. ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి ఖండించారు. నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని నాలుగు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశా కార్యకర్తలను ఎక్కడికక్కడే పోలీసులు అదుపులోకి తీసుకుని మధ్యాహ్నం తర్వాత వదిలిపెట్టారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా బడ్జెట్‌ను సవరించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోదావరిఖని, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని చౌరస్తాలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై కుట్రతోనే కాళేశ్వరంలో నీటిని ఖాళీ చేయించారని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తలాపున గోదావరి ఉన్నా దానిని ఎండబెడుతూ ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో గోదావరి నిండుకుండలా జలకళతో ఉండేదని, కానీ ఇప్పుడు గోదావరి ఎడారిని తలపిస్తుందన్నారు. గోదావరిలో నీళ్ల లేక రైతులు అరిగోసపడుతున్నారన్నారు. నాయకులు గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, సట్టు శ్రీనివాస్, స్వప్న, బొడ్డుపెల్లి శ్రీనివాస్, కోడి రామకృష్ణ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేసిన 28 మందిపై కేసు

కోల్‌సిటీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఘటనలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌తోపాటు 28మందిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ కార్పొరేటర్లు నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయతోపాటు మెతుకు దేవరాజు, నూతి తిరుపతిపై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా, ఆకస్మాత్తుగా దిష్టిబొమ్మను కాల్చడంతో మంటలు చేలరేగి ప్రజలు భయాందోళనకు గురైనట్టు పోలీసులు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు మెంటం ఉదయ్ రాజ్, కౌటం సతీష్, బండి రాము, నజీ మోద్దీన్‌లు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డికి ఫిర్యాదుచేశారు. క్షీరాభిషేకం పేరుతో తప్పుదోవ పట్టించి అకస్మాత్తుగా ప్రజల మధ్యలో దిష్టిబొమ్మను వేసి దహనం చేశారని, తద్వారా ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడడంతోపాటు ప్రజల్లో భయాందోళనలు కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుం దని, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

సుల్తానాబాద్‌లో ఇఫ్తార్ విందు

సుల్తానాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మత సామరస్యానికి సోదరభావానికి ఇఫ్తార్ విందులు దోహదపడతాయని కేడీసీసీబీ డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్ అన్నారు. నీరుకుళ్ళ రోడ్డులో సోమవారం ముస్లింలకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొర్రికొండ రమాదేవి ప్రభాకర్ దంపతులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు మత పెద్దలు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మారనున్న రామగుండం కార్పొరేషన్ స్వరూపం

- మూడు మండలాల నుంచి వెంకట్రావ్‌పల్లి, ఎల్కలపల్లిగేట్, లింగాపూర్, కుందనపల్లి అక్బర్‌నగర్ గ్రామాల ప్రతిపాదన
- అదనంగా 14వేల జనాభా
- పెరగనున్న డివిజన్లు

కోల్‌సిటీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రామగుండం నగరపాలక సంస్థ స్వరూపం మారనున్నది.. నగరపాలక సంస్థలో కార్పొరేషన్‌కు మధ్యలో ఉన్న నాలుగు గ్రామాలను విలీనం చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపింది. మంథని, రామగుండం నియోజకవర్గాల పరిధిలోని మూడు మండలాలకు చెందిన నాలుగు గ్రామాలు కార్పొరే షన్‌లో విలీనం కానున్నాయి. రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి, పాల కుర్తి మండలం ఎల్కలపల్లిగేట్, అంతర్గాం మండలం లింగాపూర్, కుందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అక్బర్‌నగర్ కార్పొరేషన్‌లో విలీనం కానున్నాయి. గతంలో పంపిన ప్రతిపాద నల్లో లింగాపూర్ గ్రామ పం చాయతీల్లో లింగాపూర్ ప్రతిపాదన లేదు. ఈసారి లింగాపూర్



గ్రామ పంచాయతీకి కార్పొ రేషన్‌లో విలీనానికి జిల్లా యంత్రాంగం ప్రతిపాదిం చింది. ఈ మేరకు కలెక్టరేట్ నుంచి మున్సిపల్ డైరెక్టర్‌కు ప్రతిపాద నలు వెళ్లాయి.

పెరగనున్న 14వేల జనాభా...

భౌగోళికంగా ప్రతిపాదిత గ్రామాలు కార్పొరేషన్ మధ్యలోనే ఉంటాయి. మున్సి పల్ మాస్టర్ ప్లాన్‌లలో కూడా ఈ గ్రామాల గుండా రోడ్లు ప్రతి పాదించారు. దీంతో కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల పక్కనే ఉన్న గ్రామాలను విలీనం చేయాల్సి ఉంది. ఎల్కలపల్లి గేట్ గ్రామ పంచాయతీకి కార్పొరేషన్ 14వ డివిజన్ పక్కక్కనే ఉంటాయి. మధ్యలో ఎఫ్‌సీఐ- ఎల్కలపల్లి రోడ్డు మాత్రమే ఉంటుంది. ఇక కుందనపల్లి గ్రామ పంచాయతీ అక్బర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లే ఉంటుంది. వెంకట్రావ్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో యైటింక్లయిన్ కాలనీలో 40శాతం జనాభా నివసిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇక్కడ 8వేల జనాభా ఉంటే ఇప్పుడు రెట్టింపు ఉండే అవకాశం ఉంది. లింగాపూర్‌నకు ఒక వైపు పాత రామగుండం, మరో వైపు మేడిపల్లి ఉంటాయి. ఈ రెండు గ్రామాలు కార్పొరేషన్ పరిధిలో ఉంటాయి. కార్పొరేషన్ మధ్యలో ఉన్న ఈ గ్రామాన్నీ విలీనానికి ప్రతిపాదించారు. 2011జనాభా లెక్కల ప్రకారం వెంకట్రావ్‌పల్లి 8వేలు, ఎల్కలపల్లిగేట్ 2వేలు, లింగాపూర్ 2509, కుందనపల్లి అక్బర్‌నగర్ 2200 జనాభా ఉంది. మొత్తంగా 14వేలకుపైగా జనాభా కార్పొరేషన్‌లో అదనంగా కలువనున్నది.

పునర్విభజన అనివార్యమేనా...!

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రస్తుత 50డివిజన్లను 60 డివిజన్లకు పెంచా లని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఇప్పటికే ప్రభు త్వానికి ప్రతిపాదన పంపారు. అదనంగా నాలుగు గ్రామాలు విలీనం కావడం, 14వేల జనాభా పెరగడంతో 6865ఓట్లు పెరుగను న్నాయి. దీంతో డివిజన్ల సంఖ్య పెంపు ఉంటుంది. డివిజన్ల పునర్విభజన అనివార్యంగా మారనున్నది. డివిజన్ల హద్దులు, స్వరూపాలు కూడా మారుతాయి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన కాలనీల్లో డివిజన్ల సంఖ్య పెరగనున్నది. మార్కండేయకాలనీ, శారదా నగర్, ఆర్‌టీసీ కాలనీ, చంద్రబాబుకాలనీ, అడ్డగుంటపల్లి వరకు ప్రస్తుతం రెండు డివిజన్లు మాత్రమే ఉన్నాయి. ఇక్కడ డివిజన్ల సంఖ్య 3 నుంచి 4కు పెరిగే అవకాశం ఉంది. దీంతోపాటు ఎన్‌టీపీసీ కృష్ణనగర్, పీకే రామయ్య క్యాంపు, అన్నపూర్ణకాలనీల్లో డివిజన్ల సంఖ్యలో మార్పులు జరిగే అవకాశం ఉంది.

గతంలో ఐదు గ్రామాలు.... ఇప్పుడు నాలుగు

గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ పరిసరాల్లో ఉన్న ఐదు గ్రామా లను మొదట కార్పొరేషన్‌లో విలీనం చేశారు. వెంకట్రావ్‌పల్లి, ఎల్కలపల్లి గేట్, లింగాపూర్, రాయదండి, కుందనపల్లి గ్రామాలను విలీనం చేశారు. అనంతరం మళ్లీ రద్దు చేశారు. కానీ ఆ గ్రామ పంచాయతీలకు ఐదేళ్ల ఎన్నికలు జరుగలేదు. ప్రత్యేక అధికారులను నియమించి పాలన సాగించారు. ఈసారి నాలుగు గ్రామాలను ప్రతి పాదించారు. కానీ మున్సిపాలిటీ, గ్రామ పంచా యతీ ఎన్నికలకు ముందే ఈ ప్రతిపాదన చేయడం ద్వారా ఈ గ్రామాల్లో కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి. ఎల్కలపల్లి గేట్, లింగాపూర్, వెంకట్రావ్ పల్లి, కుందనపల్లి అక్బర్‌నగర్ ప్రాంతాల్లో అదనంగా 4 నుంచి 5డివిజన్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

క్షయ వ్యాధికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో అన్నా ప్రసన్న కుమారి

పెద్దపల్లిటౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) క్షయ వ్యాధికి గురి కాకుండా జగ్రత్తలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో అన్నా ప్రసన్న కుమారి సూచించారు. క్షయ వ్యాది నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రి నుంచి అమర్ చంద్ కల్యాణమండపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమర్ చంద్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమం ద్వారా జిల్లాలో పలువురికి పరీక్షలు చేయగా 14,723 మంది అనుమానితులుగా గుర్తించామన్నారు. అందులో 8584 మందికి తెమడ పరీక్ష, 13263 మందికి ఎక్స్ రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీక్ష ద్వారా 226 మందికి, ఎక్స్ రే ద్వారా 276 మందికి మొత్తం 502మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించినట్లు తెలిపారు. వీరందిరికి చికిత్స చేస్తున్నట్లు, పౌష్టికాహారం కోసం న్యూట్రిషన్ కిట్స్‌లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించినట్లు వివరించారు. న్యూట్రిషన్ కిట్స్ చికిత్స పూర్తయ్యే వరకు అందిస్తామన్నారు. టీబీ ప్రోగ్రాం అధికారి డా. కె.వి. సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, వాణిశ్రీ, కిరణ్‌కుమార్, వైద్యాధికారి శ్రవణ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కె. రాజగోపాల్, ఐసిటిఎస్, టీబీ ప్రోగ్రాం సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం 8

బ్రిడ్జి నిర్మాణమెప్పుడో..?

శిథిలావస్థలో కల్వర్టు

వాహనదారులకు ఇక్కట్లు



6

శిథిలావస్థలో ఉన్న లో లెవల్ బ్రిడ్జి

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తాను ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు దరఖాస్తు చేసుకున్నా పేరు రాలేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రామగుండంలోని విద్యుత్‌నగర్‌కు చెందిన రుక్సానా అదనపు కలెక్టర్‌ను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఎం గట్టయ్య సర్వే నెంబర్ 53/2లో 8 గుంటలు, సర్వే నెంబర్ 58సిలో 34 గుంటలు, సర్వే నెంబర్ 58సి/2లో 6.5 గుంటల భూమి తన తండ్రి నుంచి వారసత్వంగా సంక్రమించిందని, ఈ భూమికి తన పేరు మీద పట్టా చేయించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరారు. మంథని మండలం లక్కారం గ్రామానికి చెందిన పి విజయలక్ష్మి, సీహెచ్ నాగమణి శుక్రవారంపేట గ్రామ శివారులో ఎకరం భూమి ఉందని, ఆ భూమి జాతీయ రహదారి కింద పోతుందని, తమకు పరిహారం రెండవ కిస్తీ రాలేదని, పరిహారం ఇప్పించాలని కోరారు. గోదావరిఖని ప్రాంతానికి చెందిన శేషగిరిరావు తనకు రేషన్ కార్డు కింద ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని, తనకు అంత్యోదయ కార్డుగా మార్చాలని కోరారు. ఇంకా పలువురు వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకోగా, సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ డి వేణు ఆదేశించారు.

CHANGE OF NAME

I SYED KASHIF OMAN S/o. SYED KHADEER H.No : 4-6-68 Moghalpura Street, Town, Mdl & Dist Peddapally. In my passport No.G4268510 my name was wrongly entered as" SYED KASHIF ANAM." so I have changed my name as "SYED KASHIF OMAN" for all purpose.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF SURNAME

★ I, NEMURI SRIDHAR S/O. CHINNAIAH, R/O. H.NO. 1-11, RAMALACHAKKET VILLAGE, METPALLY MANDAL, JAGITHYAL DIST. NOW I CHANGED MY SURNAME AS NEVURI SRIDHAR S/O CHINNAIAH

AJK-16629

CHANGE OF NAME

★ I, DERSHNAL RAMAN S/o. DERSHNAL SANJIVRAO, R/o. H.No 4-1, Reddypally, Veenavanka Mandal, Karimnagar Dist, T.S. I have changed my name to RAMAN SANJIVRAO DERSHNAL S/o SANJIVRAO DERSHNAL(New)

AJK-0000

3 + 2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 9985410640

జగిత్యాల, మెట్‌పల్లి :- సెల్ : 9985411262

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 9985411063

పెద్దపల్లి :- 9550900238



రథాలకు కేరాఫ్ చొప్పదండి

చొప్పదండి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో జరిగే వేడుకల్లో రథోత్సవానికి ప్రాధాన్యం ఉంటుంది. ఏ ఉత్సవమైనా రథాలపై దేవతామూర్తులు, ఉత్సవమూర్తులను ఊరేగించడం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది. మారుతున్న కాలంలో రథాలు తయారు చేసే కళ అంతరించింది. ఈ పరిస్థితుల్లో రథాల తయారీ కేంద్రంగా చొప్పదండి నిలుస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి రథాల కోసం చొప్పదండికి వస్తున్నారు భక్తులు. చొప్పదండికి చెందిన పబ్బతి రవీంద్రాచారి రథాల రూపశిల్పిగా పేరొందాడు. ఆయన భక్తుల అభిరుచి మేరకు రథాలను తయారు చేసి అందిస్తున్నాడు. అందరిని ఆకట్టుకునే అందమైన రథాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది చొప్పదండి. చొప్పదండిలోని బస్ స్టేషన్ పక్కన ఉన్న ఓ చిన్న షాపులో పబ్బతి రవీంద్రాచారి రథాలను తయారు చేస్తుంటాడు. చిన్నప్పటి నుంచే రథాల తయారీపై రవీంద్రాచారికి ఆసక్తి ఉంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలోని అనేక ఆలయాల్లో ఆయన తయారు చేసిన రథాలే కనిపిస్తాయి. ఆయన వద్ద పని నేర్చుకుని మరి కొందరు రథాలు తయారు చేయడం ప్రారంభించారు.

20 ఏళ్ల క్రితం ప్రారంభం..

చొప్పదండిలో శివకేశవ ఆలయంలో శివరాత్రి జాతరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో రథోత్సవాన్ని నిర్వహిస్తారు. 20 ఏళ్ల క్రితం ఎన్ఆర్ఐ నూతన రథాలను తయారు చేయాలని నిర్ణయించి రవీంద్రచారికి రథం తయారీని అప్పగించారు. వెల్డింగ్ షాపును నిర్వహించే రవీంద్రాచారి రథాల తయారీని ప్రారంభించాడు. రెండు రథాలను అద్భుతంగా తయారు చేసి ఆలయానికి అందించాడు. రథాల శైలి, పనితనాన్ని గమనించిన భక్తులు రథాల తయారీ కోసం రవీంద్రాచారి వద్దకు రావడం ప్రారంభించారు.

విభిన్న రథాల రూపకల్పన...

పురాతన రథాల స్థానంలో భక్తులు నూతన రథాలను తయారు చేయిస్తున్నారు. రథాలపై గుర్రాలు, హంసలు,

పలు ఆలయాలకు అందజేత

విచ్చుకున్న కమలం లాంటి చిహ్నాలతో రథాలను తయారు చేస్తున్నారు. వీటితోపాటు మనుషులలాగే చిరు రథాలను కూడా తయారు చేస్తున్నారు. ఒక్క రథం తయారీకి మూడు నుంచి తొమ్మిది నెలల సమయం పడుతుంది. ఒక్కో రథానికి 3.5 లక్షల నుంచి 15 లక్షల వరకు ఖర్చు అవుతుంది.



రథాన్ని తయారు చేస్తున్న రవీందర్

దొంగతనం కేసులో ఆరు నెలల జైలు

సిరిసిల్ల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో నిందితుడికి ఆరునెలలు జైలు శిక్షతోపాటు, 100 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్ఐ గణేష్ ఒకప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. 11నవంబర్2024న ముస్తాబాద్ మండలం మద్దికుంట శివారులోని మెట్టు శ్రీరాజరాజేశ్వర ఆలయంలో గల హుండీ దొంగతనం జరిగింది. ఆలయ సూపర్‌వైజర్ పెంజర్ల బాలరాజు ఫిర్యాదుమేరకు కేసు నమోదయింది. ఎస్సైగణేష్ దర్యాప్తు చేపట్టగా దొంగతనానికి పాల్పడిన దుబ్బాక మండలం శిలాజీనగర్‌కి చెందిన పిట్టల అలియాస్ కలియ అంజయ్యని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సిఎంఎస్ ఎస్ఐ శ్రావణ్‌యాదవ్, కోర్టు కానిస్టేబుల్ ఆడెపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి ఆరునెలలు జైలుశిక్షతోపాటు, 100రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని గీతకార్మికుడికి గాయాలు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని గీతకార్మికుడికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సోమవారం కాల్వశ్రీరాంపూర్ చెందిన గీత కార్మికుడు బొబ్బిలి రాజయ్య తాడిచెట్లు ఎక్కేందుకు సైకిల్‌పై పందిళ్ల గ్రామానికి వెళ్తుండగా వెనకనుంచి వచ్చిన కారు ఢీకొనగా కింద పడడంతో గాయాలయ్యాయి. రాజయ్యను కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్‌కు తరలించారు.

పెట్రోల్ బంక్ సీజ్

కాల్వశ్రీరాంపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో లైసెన్స్ లేకుండా నడుపుతున్న భార్గవి పెట్రోల్ పంప్‌ను సోమవారంసీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనిఖీలో భాగంగా భార్గవి సర్వీస్‌స్టేషన్ పారంబి లైసెన్స్ లేకుండా అక్రమంగా వ్యాపారం చేస్తుండడంతో సీజ్ చేశామన్నారు. పెట్రోల్ బంకులో ఉన్న 20లక్షల 37వేల 248రూపాయల విలువగల 9992లీటర్లపెట్రోల్, 10022 లీటర్లడీజిల్ సీజ్‌చేశామన్నారు. తనిఖీలు డిప్యూటీ తహసీల్దార్లు సంతోషి సింగ్‌ఠాగూర్, రవీందర్ ఉన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య



పర్శరాములు (ఫైల్)

ముస్తాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గుడిలో గంటకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చిప్పలపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, ఎస్సై సీహెచ్ గణేశ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాడిచర్ల పర్శరాములు (50)కు దాదాపు రూ.20లక్షల అప్పులు ఉన్నాయి. అప్పు తీర్చడం కోసం తనకున్న స్థలంలో కొంత జాగా అమ్ముదామని నిర్ణయించుకున్నాడు. తోవసమస్య పరిష్కారం అయ్యాక అమ్ముకోవాలని సహచరులు సూచించడంతో మనస్థాపం చెందిన పర్శరామలు ఆదివారం రాత్రి గ్రామంలోని ఆలయంలో గల గంటకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పర్శరాములుకు దాదాపు రెండెకరాల పొలం ఉంది. ఇద్దరు కొడుకులున్నారు. పర్శరాములు భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు.

తపంచాతో తిరుగుతున్న ఇద్దరి పట్టివేత



పట్టుబడిన నిందితులు

నిందితుల వద్ద లభ్యమైన తపంచా

రాయికల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తపంచాను ఎవరికైనా అమ్మేందుకు తీసుకువచ్చి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామస్థులకు చిక్కగా వారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన పవన్, సునీల్ అనే వ్యక్తులు మండలంలోని బషీర్‌పల్లె, చింతలూరు గ్రామాల్లో ఉంటూ కూలి పని చేసుకుని బతుకుతున్నారు. వారు కొద్ది రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుంచి ఒక తపంచా తీసుకొని వచ్చారు. సునీల్ ఆ తపంచాను రహస్యంగా ఎవరికైనా అమ్మమని పవన్‌కు అప్పగించాడు. పవన్ సోమవారం రామాజీపేట గ్రామంలో తపంచాను అమ్ముదామని ప్రయత్నించగా గ్రామస్థులు గమనించి వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి ఒక కంట్రీమేడ్ తపంచా, ఒక లైవ్ రౌండ్ బుల్లెట్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా

కరీంనగర్ క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన మర్రి స్వామి తన ఇంటి కోసం విద్యుత్ చౌర్యానికి పాల్పడిన కేసులో కరీంనగర్ కోర్టు 13,071 రూపాయల జరిమానా విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ సాదుల్లాబాబా తెలిపారు. స్వామి గతంలో కూడా ఒకసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు, అప్పుడు కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. మళ్లీ అదే నేరానికి పాల్పడగా కరీంనగర్ కోర్టు అతడికి మూడు నెలల జైలుశిక్ష లేదా జరిమానా చెల్లించాలని తీర్పు వెలువరించినట్లు పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థికి తీవ్రగాయం



చికిత్స పొందుతున్న అశ్విత్

మానకొండూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థికి తీవ్రగాయం అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొమ్మగల్ల అశ్విత్ అనే విద్యార్థి దేవంపల్లి గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం రాత్రి పాఠశాలలో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. బెడ్‌పై ఉన్న అశ్విత్ విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో బయటికి వెళ్లేందుకు కిందికి దిగుతుండగా కిందపడగా బెడ్‌కు ఉన్న ఇనుప రేకు కుడి కాలు మోకాలు నుంచి పాదం వరకు గీసుకపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు 108 వాహనం ద్వారా చికిత్స నిమ్మితం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

● 2.2 కిలోల గంజాయి స్వాధీనం



అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రాములు

కోరుట్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద 2 కిలోల 200 గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు వివరాలను కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబుతో కలిసి వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన గోల్కొండ హరీష్, బోల్లంపల్లి అభిషేక్, ఒరిస్సాకు చెందిన దీపక్ అనేవ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వాటిని చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల పరిసరప్రాంతాల్లో యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నారు. సోమవారం మేడిపల్లి మండలం సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వవద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వారిని మేడిపల్లి ఎస్ఐ శ్యాంరాజు పట్టుకునే ప్రయత్నం చేశారు. నిందితులు పారిపోయేందుకు యత్నించగా ఎస్ఐ శ్యాంరాజు సిబ్బందిని అప్రమత్తం చేసి వారిని కట్లకుంట రోడ్డు సమీపంలో పట్టుకున్నారు. నిందితుల వద్ద ఉన్న గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాములు తెలిపారు. వీరికి సహకారం అందిస్తున్న మరో వ్యక్తి దీపక్ అలియాస్, సూరజ్‌లను త్వరలో అరెస్టు చేయనున్నట్లు డీఎస్పీ వివరించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మేడిపల్లి ఎస్ఐ శ్యాంరాజు, సిబ్బంది చంద్రశేఖర్, మహేశ్వర్, రాజశేఖర్, భగవాన్‌లకు డిఎస్పీ నగదు పురస్కారంను అందించి అభినందించారు. ఈ సమావేశంలో కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చోరీ కేసులో మూడు సంవత్సరాల జైలు శిక్ష

● రూ. 20,000 జరిమానా

సిరిసిల్ల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రెండు చోరీ కేసుల్లో నిందితుడికి మూడుసంవత్సరాల జైలు శిక్షతోపాటు ఒక్కొక్క కేసులో 10,000రూపాయల చొప్పున మొత్తం 20,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణసీఐ కృష్ణ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. 21 జనవరి 2017న సిరిసిల్లమండలం పెద్దూర్ గ్రామంలోని ఒక ఇంట్లో దొంగతనం జరగగా తులం బంగారు, 15తులాల పట్టగొలుసులు అపహరణకు గురయ్యాయని ఇంటి యజమాని మేకల లింగమయ్య ఫిర్యాదు చేశాడు. పోచమ్మవీధిలో ఉన్న అయ్యప్ప ఏజన్సీస్‌లో 7జూలై 2017న క్యాష్ కౌంటర్‌లో ఉన్న 18వెండి కాయిన్స్ 6 వన్‌గ్రామ్ గోల్డ్‌కాయిన్స్ మొత్తంవిలువ రూ.7,000వరకు చోరీ జరిగినట్లు మద్ది శ్రీనివాస్ అనేవ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఏఎస్సై రామచంద్రం కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి ఎస్ఐ శేఖర్ విచరాణ చేపట్టి చోరీకి పాల్పడిన ఎల్లారె డ్డిపెట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొట్టె అంజయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసిచేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై శేఖర్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి రెండు కేసులలో మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పది వేల చొప్పున 20,000 రూపాయల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న సుప్మా సభ్యులు

గణేశ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని, అప్పటివరకు 2,4,6వ సెమిస్టర్ల పరీక్షల తేదీలను ప్రకటించవద్దని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీఅండ్‌పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(సుప్మా) అధ్యక్షుడు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల తేదీలను ప్రకటిస్తే బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటుకళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత రిజిస్ట్రార్, పరీక్షల నియంత్రణ అధికారి దృష్టికి తీసుకెళ్లామ న్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలను నెరవేర్చకపోవడంతో సెమిస్టర్ పరీక్షల తేదీలను ప్రకటించవద్దని కోరినట్లు చెప్పారు. 20నెలలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, దీంతో యాజమాన్యాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని అన్నారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీపాద నరేష్ పలు విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం



సిద్ధార్థ్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ ఫ్లై ఓవర్‌పై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలోని సప్తగిరికాలనీకి చెందిన అటికేటి సిద్ధార్థ్(20), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మాయిగూడ సున్నంపట్టి గ్రామానికి చెందిన బంటు రాజ్‌కుమార్(19) ఓయూలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. న్యూకిన్నెర హాస్టల్లో ఉంటున్న వీరిద్దరూకలిసి మరో స్నేహితుడి బైక్‌తీసుకొని అడిక్‌మెట్‌వైపు బయలుదేరారు. ఫ్లై ఓవర్‌పైకి రాగానే బైక్ స్కిడ్ అయి ఫుట్ పాత్ మీదపడడంతో ఇద్దరి తలలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు గమనించి అంబులెన్స్‌కి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తలకు బలంగా దెబ్బతగిలిందని డాక్టర్ తెలిపారు.

గిరిజన తండాల్లో ఎక్సైజ్ దాడులు

● బెల్లం పానకం, నాటుసారా ధ్వంసం



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఎల్లారెడ్డిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, రాజన్నపేట, కిష్టునాయక్ తండాల్లో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో నిల్వ చేసిన బెల్లంను గుర్తించారు. 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. రవాణాకు సిద్ధంగా ఉన్న 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు సారా తయారీదారులపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. దాడుల్లో సిరిసిల్ల, కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్ఐలు శైలజ, మజీద్, సిబ్బంది కిషోర్‌కుమార్, సుమన్, రాకేశ్, యోగివర్మ, రాజు, మల్లేశ్, లలిత పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణమెప్పుడో..?

● శిథిలావస్థలో కల్వర్టు ● వాహనదారులకు ఇక్కట్లు



శిథిలావస్థలో ఉన్న లోలెవల్ బ్రిడ్జి

ఎలిగేడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ అధికారుల అలసత్వం, ప్రజాప్రతి నిధుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అసమర్థత మూలంగా సరైన సౌకర్యం కల్పించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎలిగేడు, జూలపల్లి మండలాల శివారు గ్రామాలైన ధూళికట్ట, కోనరావుపేట మధ్య గొర్రెకుంటపైనున్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకొంది. ధూళికట్ట నుంచి కోనరావుపేట వరకు ఉన్న మట్టిరోడ్డును తారురోడ్డుగా నిర్మించేందుకు ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం నిధులు మజూరు చేసి పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. రహదారి నిర్మాణం పూర్తి చేసిన అధికారులు ఒర్రెపై కల్వర్టును నిర్మించకుండా వదిలేశారు.

రెండు మండలాల ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ ఒర్రెపై 25ఏళ్ల క్రితం సిమెంటు పైపులు, ఇరువైపుల సిమెంటు దిమ్మెలతో నిర్మించారు. వర్షాకాలంలో వరదతాకిడికి గుర్రై దిమ్మెలు, మట్టి కొట్టుకొని పోయి శిథిలావస్థకు చేరుకుంది. ఎలిగే డు, జూలపల్లి మండలాలకు వెళ్లేందుకు దగ్గర రహదారి కావడంతో నిత్యం కార్లు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు తిరు గుతుంటాయి. దీంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.



వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదు

తెలుకుంట రామప్ప చెరువు నుంచి వచ్చే వరద నీరు కొర్రెకుంట వరద రహదారికి సమీపంలో ఉన్న హుస్సేన్‌మియా వాగులో చేరుతోంది. వర్షాకాలంలో వరద ఉధృతి ఎక్కువ ఉండడంతో హుస్సేన్‌మియా వాగు ప్రవాహం అడ్డుగా నిలిచి ఒర్రెలో నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాలు కురిసిన ప్పుడు ఒక్కోక్కసారి రెండు రోజులపాటు ఒర్రెనుంచి దాటలేని పరిస్థితి ఉండేది. ఇరు వైపులా పంటపొలాలు ఉన్నందున రైతులు దాటేందుకు ఇబ్బం దులను పడుతున్నారు. ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



భూసారపు విజయ్‌గౌడ్, ధూళికట్ట

రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. వేసిన కొద్ది రోజులకు రహదారి దెబ్బతినకుండ నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి



పడాల నరేష్‌గౌడ్, ధూళికట్ట

వర్షాకాలంలో లోలెవల్ బ్రిడ్జి పై నుంచి నీరు ప్రవహిస్తోంది. అధికారులు ఇక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి.

సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్స్ కట్

● మున్సిపల్ ఏఈతో పాటు ఇద్దరిపై కేసు

జగిత్యాల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాకేంద్రంలో సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్స్ కత్తిరించిన ఘటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ అనిల్‌తో పాటు ఇద్దరు సిబ్బందిపై టౌన్‌పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. జిల్లాకేంద్రంలోని 2023 సంవత్సరంలో మున్సిపల్ ఆధ్వర్యంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో, పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్, లడ్డు ఖాజా చౌరస్తా, బాలాజీ థియేటర్, న్యూ బస్టాండ్, ఆర్డీవోచౌరస్తా, తీన్‌ఖని, మంచి నీళ్ల బావి ఏరియాల్లో పోలీస్ శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలక్ట్రిసిటీ విభాగంలో పనిచేస్తున్న నక్క భూమరాజంతో పాటు జాకీ అనేవ్యక్తి కేబుల్స్ తొలగించారు. రూ.60వేల విలువగల ఫైబర్ కేబుల్స్‌ను ధ్వసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఏఈ అనుమతితోనే సిబ్బంది కేబుల్ వైర్లను తొలగించినట్లు గుర్తించారు. దీంతో ఏఈతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు.

డాక్టర్ నలిమెల, జూకంటి సాహిత్య సమాలోచన

అగ్రహారం డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు



డాక్టర్ నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం

సిరిసిల్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): బహుభాషావేత్త కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ దాశరథి పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత జూకంటి జగన్నాథం సాహిత్యంపై రెండురోజుల జాతీయ సదస్సుకు ఏర్పాట్లు చేశారు. మంగళ, బుధ రెండు రోజులు వేములవాడ అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సిరిసిల్ల మానేరు రచయితలసంఘం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త నిర్వహణలో జరగనుంది. మంగళవారం తొలిరోజు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ అచార్య రవికుమార్ జాస్తి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. డాక్టర్ నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథంలు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, టీటీసీకేటీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్‌రెడ్డి, ఎన్‌బీటీ ఇండియా దక్షిణ ప్రాంత ఇన్‌చార్జి డాక్టర్ పత్తిపాక మోహన్, ఆత్మీయ అతిథులుగా రచయితలు అన్నవరం దేవేందర్, మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు టీవీ నారాయణ, సాహిత్య విమర్శకుడు ఎం నారాయణశర్మ పాల్గొననున్నారు.

చెడిపోయిన గుడ్ల పంపిణీ



నీటిలో తేలియాడుతున్న గుడ్లు

రామడుగు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లలో చెడిపోయిన గుడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంగన్‌వాడీల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే గుడ్లు చెడిపోయి సీగుడ్లుగా మారాయని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. దీంతో గుడ్లను నీటిలో వేసి చూస్తే అన్నీ నీటిపైన తేలి ఆడుతూ కనిపించాయి. అంగన్‌వాడీ సెంటర్లలో లబ్ధిదారులకు సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయకపోవడం వల్లనే ఇలా అవుతోందని ఆరోపణలు వస్తున్నాయి. బాల్యదశ లోనే ఈ విధంగా గుడ్లు సరఫరా చేయడం, పౌష్టికాహారంపై పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు. అంగన్‌వాడీ సెంటర్లలోని గుడ్ల సరఫరాను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా జరుగుతోందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి డ్రాలో

కన్సోలేషన్ బహుమతి విజేతలు

మొదటి బహుమతి:
దేవనూరి శ్వేత శ్రీహర్ష,
ఎన్టీపీసీ, రామగుండం, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8099526655, 9849295656

ద్వితీయ బహుమతి:
గొడుగు శివకృష్ణ,
ద్వారకానగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8309186418

తృతీయ బహుమతి:
ఎండీ అన్వర్ హుస్సేన్,
కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్
ఫోన్ నం: 7893860569



ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో పాల్గొన్న కరీంనగర్ యూనిట్ ఏజెంట్లు, సర్క్యులేషన్ సిబ్బంది





డ్రా తీసి విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కల్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్

1. కె. కన్నయ్య, బీసీ కాలనీ, కాగజ్‌నగర్, 6281366104
2. ముస్కం నారాయణ, వట్టెంల, వేములవాడ, 9908281937
3. మాచర్ల మారయ్య, చొప్పదండి,9010943370
4. కొండ జ్ఞానలీల, ఎండపల్లి, జగిత్యాల, 8106944132
5. సత్యనారాయణ, విద్యానగర్, సిరిసిల్ల, 90001611745
6. దూస సుధాకర్, పద్మనగర్, కరీంనగర్, 8121353553
7. ఎం. మెహివిష్, మామిండ్లవాడ, హుజూరాబాద్, 7794898579
8. ఒగ్గరి అయిలయ్య, పూడూరు, కొడిమ్యాల, 9390814171
9. మిట్టపల్లి సుదర్శన్, భగత్‌సింగ్ నగర్, కాగజ్‌నగర్, 996327616
10. పేరాల లక్ష్మి నారాయణ, మందులపల్లి, చేగుర్తి, కరీంనగర్, 9390275768
11. గుంత శంభయ్య, వరలక్ష్మీనగర్, కరీంనగర్, 7893504695
12. మేరుగు శ్రీదేవీ, బజార్ ఏరియా, బెల్లంపల్లి, 9494025380
13. ఎన్. కనకరాజు, రాంనగర్, కరీంనగర్, 9603847790
14. మంచాల రాంబాబు, గ్రెయిన్ మార్కెట్‌రోడ్, జమ్మికుంట, 9849599375
15. గునిగంటి చక్రి, హాజీపూర్, మంచిర్యాల, 7386811868
16. ఎ.సాయికిరణ్, మెహర్‌నగర్, కరీంనగర్, 7095131913
17. ఎస్.ఎన్.జీ. వనజ, బ్యాంక్ కాలనీ, సుల్తానాబాద్ 9160957385
18. వాసాల డేవిడ్, క్రిస్టియన్ కాలనీ, పెద్దపల్లి, 9949144075
19. సంబరాజుల ఆయార, నర్సయ్యపల్లి, ధర్మపురి, 9618935562
20. కట్కూరి నరేష్ కుమార్, బోరిగాం, కాగజ్‌నగర్, 9182621056
21. కొండపాక శంకరయ్య, భవానీ నగర్, హుజూరాబాద్, 9347567236
22. బత్తుల జ్యోతి కుమార్, చందుర్తి, సిరిసిల్ల, 9494309439
23. డి. అభినందన్‌రెడ్డి, చింతకుంట, కరీంనగర్, 6301635007,
24. జానపట్ల కమల, రేకుర్తి, కరీంనగర్, 9440009303
25. లోక సుచిత్ర, 4-84, తిమ్మాపూర్ ఇబ్రహీంపట్నం, 8790537005
26. ఎ. సురేందర్ రెడ్డి, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్, హుజూరాబాద్, 9849010950
27. వి. ప్రణీత్‌రెడ్డి, చిప్పలపల్లి, ముస్తాబాద్,6309611942
28) జి. తిరుపతి, సాయినగర్, వేములవాడ, 9490093187
29) కొమ్మినేని అఖిల, వీక్లీ బజార్, జగిత్యాల, 9100128145
30) ఎ. సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ రోడ్, సుల్తానాబాద్, 9849083199
31) నేరేళ్ల రవీందర్, మల్లికార్జున్ నగర్, గోదావరిఖని, 9849512849.
32) ఎండీ ఇఫాత్ హుస్సేన్, పేట్ మొహల్లా, సిర్‌పూర్ (యు), 7989722441.
33) కోడూరి అనిత, చైతన్యపురి, కరీంనగర్ , 8790468747.
34) గుత్తుల శ్రీనివాసరావు, ఓరియంట్‌సిమెంట్ కాలని, కాసిపేట, 9441540979.
35) ఎండీ రిజ్వానుద్దీన్, ఇంద్రా నగర్, సుల్తానాబాద్, 9177864663.
36) కె.సునిత, జి.పి. నగర్ 1, కరీంనగర్, 8099304154
37) ఒడ్డెబిట్టు వర్మ, నాంనూర్, హాజీపూర్, మంచిర్యాల, 9392039885.
38) ఆర్.రాంచంద్రం, కందుగుల, కరీంనగర్, 9618075388.
39) బి.నవ్యశ్రీ, బొంతుపల్లి, వీణవంక, 9160778985.
40) బండ సింధుషా, లక్ష్మీపూర్, కాల్వశ్రీరాంపూర్, 9849458012.
41) పసునూరి లత, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 9154644624.
42) గంట వెంకటేశ్, శాంతినగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 8008390900.
43) జనగామ ముకేష్ రాజ్, వేములవాడ, 8919025322.
44) మన్‌హా మెహ్‌విష్, మామిండ్ల వాడ, హుజూరాబాద్, 7794898579.
45) కనుమల్ల సందీప్, పెద్దపల్లి, 9052488590.
46) మరాఠి రాజమల్లికార్జున్, నర్మాల, సిరిసిల్ల, 9573432434.
47) లక్ష్మినారాయణ, శ్రీరాంనగర్, కాగజ్‌నగర్, 6281516633.
48) నలపట్ల మల్లేశం, వేములవాడ, 9440073838
49) ఇ.సాత్విక లక్ష్మి, రాచపల్లి, ధర్మారం, 9490183338.
50) రేగుంట ప్రసాద్, గాంధీనగర్, లక్షెట్టిపేట, 8374825272.
51) దురిశెట్టి సత్యనారాయణ, బాలాజీ రోడ్, రాంనగర్, కోరుట్ల, 7386328515.
52) మతీన్ ఖాన్, కమాన్‌పూర్, 9949274280.
53) అటికేటి మిథిల్ సాయి, హమాలివాడ, మంచిర్యాల, 9177988783.
54) గడికొప్పల సాయిక్రిష్ణ, క్రిష్ణ కాలని, మంచిర్యాల, 9059351245.
55) పి.రాధ, భగత్‌నగర్, కరీంనగర్, 9618666346.
56) గోపగాని లక్ష్మినారాయణ గౌడ్, గంభీరావుపేట, సిరిసిల్ల, 9989170845.
57) శీలం మౌనిక, ఎఫ్.సి.ఐ, రామగుండం, 8686339313.
58) యం.సాయిచరణ్, మారుతి నగర్, కరీంనగర్, 8106176715
59) ఆర్.సుదర్శనం, భగత్‌నగర్, కరీంనగర్, 7893732181.
60) ఎం అజయ్, జ్యోతినగర్, కరీంనగర్, 7330741552.
61) పి.వేణుగోపాల్, పద్మశాలివీధి, కరీంనగర్, 9292104972.
62) కె.గంగుభాయ్, కోరుట్ల, జగిత్యాల, 9948775220.
63) కర్నకంటి శ్రీనివాస్ , హరిహరనగర్, కరీంనగర్, 9849029454.
64) బి.నరేష్ , చెన్నూర్, 9959590901.
65) హుమేరా తస్నీమ్, హుజూరాబాద్, 7794898579.
66) సాగర్ల మల్లేష్ , కేషన్‌పల్లి, ముత్తారం, పెద్దపల్లి, 9391405372.
67) కె.సత్యనారాయణ, రొంపికుంట, పెద్దపల్లి, 84649982455.
68) ఇ.కిరణ్, కందుగుల, హుజూరాబాద్, 9676108574.
69) పొట్టివత్తిని చక్రపాణి, వాణినగర్, జగిత్యాల, 9848430507.
70) జి.రవి, ఆరేపల్లి, కరీంనగర్ 9346568671.
71. కనుకం ప్రెమ్‌కుమార్, పోచమ్మ వాడ, జగిత్యాల, 9392065740
72. డి. హర్షిణి రెడ్డి, జీలకుంట, పోత్కపల్లి, ఓదెల, 6303053702
73. జి.కమల, బోయవాడ కరీంనగర్, 9059260574
74. వి. స్వాతిక్, అల్గునూరు, కరీంనగర్, 95504036146
75. చాడ నరేందర్, భగత్‌నగర్, కరీంనగర్, 7416418788
76. జి. రజిత, రాంనగర్, కరీంనగర్ 6301333765
77. సునీత, హనుమాన్‌నగర్, కరీంనగర్
78. కె. శంకరయ్య, 9-6-227, రాంనగర్, కరీంనగర్,9440850216
79. ఆర్. చరణ్య, గణేష్‌నగర్, కరీంనగర్
80. ఎ. భాగ్యలక్ష్మి, శ్రీహరినగర్, కరీంనగర్, 9949165313
81. మామిడి మల్లారెడ్డి, హుజూరాబాద్, 9247808961
82. సిల్వకల అనిల్, నాగారం రోడ్, రాయికల్, 9542589591
83. జె.సమ్మక్క, పోచమ్మవాడ, కరీంనగర్, 8897561655
84. కె.రిత్విన్, కరీంనగర్, 7893502655
85. జి. సంగీత, రోజ్ టాకీస్ దగ్గర, కరీంనగర్, 6301675411
86. మారాల కిరణ్ కుమార్, ఖాన్‌పుర, కరీంనగర్
87. కె.సతీష్, గౌరెడ్డిపేట, పెద్దపల్లి, 9676445162
88. జి. మల్లేషం, గన్నేరువరం, 9989366441
89. కె.ఎస్. మౌలిక, ఎన్‌జీవోస్ కాలనీ, కరీంనగర్, 9618828542
90) కాల్వ మల్లేష్, సోమగూడెం, బెల్లంపల్లి, 8639057563.
91) ఎన్.శ్రీకాంత్‌రెడ్డి, తిరుమల్‌నగర్, కరీంనగర్, 9391552578.
92) ఎ.స్వాతి, ఎస్.బి.ఐ ప్రక్కన, ఐబి తాండూర్, మంచిర్యాల, 9014535552.
93) అర్భియా ఫిర్‌దోస్, మానకొండూర్, 8019664900.
94) సి.హెచ్ సాయిరాం, శివనగర్, కరీంనగర్, 9346549136.
95) తుమ్మ రామస్వామి, చెర్ల బూత్కూర్, కరీంనగర్, 9110715918.
96) ముత్యాల సురేష్‌బల్వంతాపూర్, మల్యాల, జగిత్యాల, 9052900855.
97) పి.సంతోష్ రెడ్డి, గణేష్‌నగర్, కరీంనగర్, 8466035989
98) పి.రాజేందర్, మెహర్‌నగర్, కరీంనగర్, 9912178002.
99) తక్కిటి రవీందర్‌రెడ్డి, తిమ్మాపూర్, కరీంనగర్, 9959530550.
100) విద్యామరి వర్షిణి, అంబేద్కర్ నగర్, కరీంనగర్, 9502591500.

మంత్రి పొన్నం విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర మంత్రులు

కరీంనగర్ అర్బన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రులు స్పందించారు. కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రతీరోజు నడపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల లేఖను పంపించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రతీ రోజు నడిపే ప్రతిపాదనను పరిశీలించాలని సంబంధిత రైల్వే డైరెక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణలో ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ప్రారంభించే ప్రతిపాదనపై చేసిన విజ్ఞప్తికి కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి స్పందించారు. హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ప్రతిపాదనను పరిశీలిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నంకు తెలిపారు.

రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో చాంపియన్‌గా విశ్వనాథ్ ప్రసాద్



రాష్ట్ర చదరంగ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో జిల్లాకు చెందిన విశ్వనాథ్ ప్రసాద్ చాంపియన్‌గా నిలిచాడు. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలను నిర్వహించారు. లీగ్ కం స్విస్ పద్ధతిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆరు రౌండ్లలో ఆరు పాయింట్లు సాధించిన విశ్వనాథ్ ప్రసాద్ మొదటి స్థానంలో నిలిచాడు. అండర్-13 విభాగంలో జిల్లాకు చెందిన విశ్వనాథన్ చెస్ అకాడమీ క్రీడకారుడు చిట్టుమల్ల కశ్యప్ 4.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. బి.అమన్ రామ్ నాలుగు పాయింట్లతో నాలుగో స్థానాన్ని సంపాదించాడు. అండర్-14 విభాగంలో ఎ.నిశిత్ 4.5 పాయింట్లతో నాలుగో స్థానంలో, అండర్-11 విభాగంలో ఎ.తస్వీష్ నాలుగు పాయింట్లు సాధించి నాల్గవ స్థానంలో నిలిచినట్లు విశ్వనాథన్ అకాడమీ కోచ్ కె.శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా చాంపియన్‌షిప్ సాధించిన విశ్వనాథ్ ప్రసాద్‌తోపాటు ఇతర క్రీడాకారులను సోమవారం జ్యోతినగర్‌లోని అకాడమీలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చదరంగ శిక్షకులు కె.శంకర్, శ్రీనివాస్, మారుతి, సంధ్య, తిరుపతి, మల్లేశం, శివాని, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటి వరకు నెరవేర్చలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి సమస్య ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతున్నారని, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడం వల్లనే ప్రాజెక్టులో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, తాగడానికి కూడా ప్రజలకు నీరు లేక తిప్పలు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి గోస పేరుతో 180కిలో మీటర్లు పాదయాత్ర చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇక్కడ సమస్యలను విన్నవించారని, దీనిపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతు న్నారని, నాయకులు ఒక సారి గోదావరికి వెళ్లి చూస్తే అర్థమవుతుంద న్నారు. నాయకులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నా యకులు కౌశిక హరి, రాకం వేణు, బొడ్డు రవీందర్, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, కవిత సరోజిని, అడప శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, రామరాజు, బుర్రి వెంకన్న, కోడి రామకృష్ణ, పద్మ, వెంకటస్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలి



కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెలలో వేసవి ప్రకటించాలని అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలకు పదవీ విరమణ బెనిఫిట్స్‌తో పాటు సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యూ మనేటర్లకు డబ్బులు ఇప్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా కమిటి అధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తరలివచ్చి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండి కొప్పుల పద్మ, ఉపాధ్యక్షులు కల్వకుంట్ల పద్మ, మంజుల, సుంకపాక వజ్రమ్మ, నేరేళ్ల జ్యోతి, ల్యాగల రమాదేవి, చొప్పరి అంజలి, ఎండిఆయేషా, జుట్లు సుజాత, మంచికట్ల నర్మాద, కొమిరే మంజుల, ఓరుగంటి శ్యామల, బైకవేణి వాని, తుంగతుర్తి పద్మ, రజని, సునిత పాల్గొన్నారు.

లింగాపూర్‌లో దొంగల బీభత్సం

- తాళం వేసిన ఇళ్లే లక్ష్యం
- ఎనిమిది ఇళ్ల తాళాలు పగులగొట్టి..
- ఐదు ఇళ్లలో నగదు, ఆభరణాలు దోచుకెళ్లిన దొంగలు
- ఆధారాలు సేకరించిన క్లూస్ టీం
- వివరాలు నమోదు చేసుకున్న పోలీసులు

శంకరపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం ఒక్కరాత్రే తాళం వేసి ఉన్న ఎనిమిది ఇళ్లల్లో దొంగలు పడి, అందిన కాడికి దోచుకెళ్లారు. రెండ్రోజులుగా ఆ గ్రామంలోని పలు కుటుంబాలు తీర్థయాత్రలు, జాతరలకు వెళ్లగా, మరికొంత మంది బంధువుల ఇళ్లకి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. కవ్వ మణెమ్మ ఇంట్లో 5 తులాల పావు బంగారం, 13గ్రాముల వెండి, దేవుడి రాజయ్య ఇంట్లో రూ. 20వేల విలువ చేసే బైకు, కవ్వ బుచ్చమ్మకు చెందిన రూ.4వేలు నగదు, 1గ్రాము బంగారం (పుస్తెలు), నాగండ్ల శ్రీలతకు చెందిన 12గ్రాముల బంగారం, 20తులాల వెండి, చింత సరితకు చెందిన రూ.10 వేల నగదు, 40తులాల వెండి దోచుకెళ్లినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ, రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్‌ఐ కొత్తపల్లి రవి దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించి వివరాలు సేకరించారు. గ్రామాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. కవ్వ మణెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్ సీఐ స్వర్ణజ్యోతి

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

- దర్శనానికి మూడు గంటల సమయం

వేములవాడ కల్చరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం సోమవారం భక్తజన సందోహంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి రాజన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని ఆలయ ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో సుమారుగా మూడు గంటలు నిరీక్షించారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్‌లలో బారులు తీరిన భక్తులు ఆలయంలోకి చేరుకోగా, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు ముందుగా శ్రీలక్ష్మీగణపతిని దర్శించుకుని రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పార్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు. గండ దీపంలో నూనె పోస్తూ గండాలు తొలగిపోవాలని వేడుకున్నారు. రాజన్న అనుబంధ ఆలయాలైన భీమేశ్వరస్వామి వారిని దర్శించుకుని బద్దిపోచమ్మ తల్లికి మట్టికుండల్లో నైవేద్యం వండుకుని ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్, ఐఏఎస్ అధికారి వినయ్‌కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఎమ్మార్వో విజయ్‌ప్రకాశ్, ఏఈవో అశోక్, శ్రీకాంతచారి ఉన్నారు. కాగా జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్ రాజన్నను దర్శించుకున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ రాజన్నను దర్శించుకున్నారు.



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు



ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్, నటుడు ముక్కు అవినాష్‌కు రాజన్న ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

ఎలిగేడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 12గ్రామాలకుగాను సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజం (ఎస్‌ఎంఏఎం)పథకంలో భాగంగా మహిళ రైతులకు 50శాతం రాయితీపై బ్యాటరీ స్ప్రేయర్ 4, పవర్ స్ప్రేయర్ 5, రోటోవేటర్ 3, కల్టివేటర్ 2, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ 1 అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయశాఖ అధికారి ఉమాపతి తెలిపారు. ఒక ట్రాక్టర్, డ్రోన్ పెద్దపల్లి నియోజకవర్గానికి కేటాయించారని పేర్కొన్నారు. అవసరం ఉన్న రైతులు రైతు వేదికలో ఉన్న ఏవో ఉమాపతిని సంప్రదించాలని కోరారు.

ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పిల్లలు ఇష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల వ్యవసాయ అధికారి నాగార్జున అన్నారు. సోమవారం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వారానికో వక్త కార్యక్రమంలో భాగంగా పంటలు, రకాలు అనే అంశంపై మాట్లాడారు. సాధారణ, వ్యాపార పంటలు, ఎరువులు, పురుగు మందుల గురించి పిల్లలకు వివరించారు. పాఠశాల హెచ్‌ఎం ఈర్ల సమ్మయ్య, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వేలైన్ కోసం మంత్రికి వినతి

మంథని, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మంథని మీదుగా భూపాలపల్లికి రైల్వేలైన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి పత్రం ఇచ్చినట్లు కాంగ్రెస్ నాయకుడు బూడిద తిరుపతి సోమవారం తెలిపారు. రవాణా, మార్కెటింగ్ ఇతర అవసరాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


గర్రెపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది

ధర్మారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) మండలంలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని నందిమేడారం పీహెచ్‌సీ వైద్యుడు అనుదీప్ అన్నారు. ప్రపంచ టీబీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ యువజన కేంద్రం పత్తిపాక, మినిస్ట్రీస్ ఆఫ్ యువజన వ్యవహారాలు, క్రీడలు ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీడే కార్యక్రమంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. టీబీ ఎలా సోకుతుంది, సోకిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. టీబీ అవగాహన కార్యక్రమాల్లో డాక్టర్ సుష్మిత మండల కేంద్రంలోని మణికంఠ మాడ్రన్ హైస్కూల్‌లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించగా, కటికెనపల్లిలో డాక్టర్ గౌతమ్, ఖిలావనపర్తిలో డాక్టర్ రాజు ప్రజలకు అవగాహన కల్పించారు. సబ్ సెంటర్లలో ఏఎన్‌ఎంలు, హెల్త్ సిబ్బంది టీబీ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి టీబీ ముక్త్ భారత్‌పై ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు ధూళికట్ట, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో సోమవారం వరల్డ్ టీబీ డే పురస్కరించుకొని ప్రజలకు చికిత్స నిక్షయ పోషణయోజనలాంటి అం శాలపై అవగాహన కల్పించారు. మొదటి దశలో గుర్తించి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందితే టీబీ నివారణ సాధ్యమని డాక్టర్ నిస్సిక్రిష్టాన పేర్కొన్నారు. డాక్టర్ సింధూర, ఎంఎన్ హెచ్‌పి వినయ, స్వప్న, లక్ష్మణ్, రాజేశ్వరి, నాగమణి, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్, (ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఓబులేసు హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధి గాలి ద్వారానే వ్యాపిస్తుందని, దీనిని నివారించడానికి పోషకాహారం తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలోనికి వెళ్ళేప్పుడు మాస్క్ ధరించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓఝూ, జంతుశాస్త్ర విభాగా. దిపతి డాక్టర్ కిరణ్మయి, మెడికల్ సోషల్ వర్కర్ రవీందర్, కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ సవిత, డాక్టర్ శారద, అంజనేయులు, డాక్టర్ నరేష్, డాక్టర్ అజయ్‌కుమార్, టీఎస్‌కేసీ మెంటార్ ఉషారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్రెపల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గర్రెపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో టీబీ వ్యాధి నివారణ నియంత్రణ విష యంలో క్షయ వ్యాధి నుంచి బయటపడటానికి తీసుకో వాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రభుత్వం ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నదని, ఆరు నెలల పాటు అవసరమైన పౌష్టికాహారానికి సంబంధించిన సరుకులు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. డాక్టర్ల సూచనలు, సలహాలు పాటిస్తూ సక్రమంగా మందులు వాడాలని డాక్టర్ ఉదయ్ సూచించారు.

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): ప్రపంచ టీబీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ రాయిని అమరేందర్ రావు సిబ్బందితో కలసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. రెండు వారాలకన్నా మించి దగ్గు రావడం, సాయంత్రం వేళల్లో జ్వరాలు ఉంటే వెంటనే పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. గ్రేసీ మనీ, రమాదేవి, సునీత, అనిల్, రవళి ఝాన్సీ పాల్గొన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఖమ్మంపల్లి, మచ్చుపేట కేంద్రాలలో ఎంఎల్‌హెచ్‌పీ లావణ్, బొల్లం దీప్తి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



ఖని డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ ఓబులేసు

డివిజన్ సమస్యలపై రిలే దీక్ష


నిరాహార దీక్ష చేస్తున్న మేకల అబ్బాస్

కోల్‌సిటీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 48వ డివిజన్ సమస్యలపై బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకుడు మేకల అబ్బాస్‌యాదవ్ మారుతి నగర్ మున్సిపల్ ట్యాంకు వద్ద సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. డివిజన్‌లో అసంపూర్తిగా ఉన్న మహిళా భవనం పనులు పూర్తి చేయాలని, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. స్క్రాప్ కుంభకోణం కేసును తేల్చి, సొమ్ము రికవరీ చేసి డివిజన్ అభివృద్ధికి వెచ్చించాలన్నారు. వెటర్నరీ ఆసుపత్రి వెనుక ఉన్న గదిని కబ్జా చేసి మాజీ కార్పొరేటర్ సొంత పనులకు వాడుకుంటున్నారని, దానిని కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలన్నారు. మారుతినగర్ వాటర్ ట్యాంకు నుంచి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీకి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

రైతును అభినందించిన అదనపు కలెక్టర్


రైతును సన్మానిస్తున్న అదనపు కలెక్టర్, వ్యవసాయాధికారి

పెద్దపల్లి రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రమ్ సీడర్ పద్ధతితో విత్తనాలు చల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా దిగుబడులు సాధించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్‌గా ఎంపిక చేసి అవార్డు అందించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు కలెక్టరేట్‌లో రైతు మల్లారెడ్డిని అభినందించారు. వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించండి

ఓదెల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని మాజీ జెడ్పీటీసి గంట రాములు ప్రభుత్వాన్ని కోరారు. గోపరపల్లిలో నేల మట్టమైన వరి, మొక్కజొన్న పంటలను సోమవారం మాజీ జెడ్పీటీసి గంట రాములు పరిశీలించారు. దెబ్బతిన్న పంటల నష్టంపై అంచనా వేయాలని కోరారు. ఎకరానికి రూ. 50 వేల మేరకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం

కళ్యాణ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణను తీసుకువచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని మాజీ కార్పొరేటర్లు గాదం విజయ, కుమ్మరి శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి గోసపై పాదయాత్ర చేస్తే రాజకీయ లబ్ది కోసం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మారుతి, మెతుకు దేవరాజ్, జనగామ కవిత సరోజిని, కృష్ణవేణి, పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో అట్టహాసంగా 'సమ్మోహనం'


అలరించిన చిన్నారుల నృత్యాలు

సుల్తానాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో విద్యా వ్యవస్థలో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం సుల్తానాబాద్ అల్ఫోర్స్ స్కూల్‌లో వార్షికోత్సవం సందర్భంగా సమ్మోహనం పేరిట అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతు పోటీ ఏదైనా అల్ఫోర్స్ విద్యార్థులు ముందుంటారన్నారు. సెల్‌ఫోన్లకు బానిసలై విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త పడాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్, బిరుదు సమత క్రిష్ణ, పాల్గొన్నారు.

సకాలంలో తాగునీరు అందించాలి

పాలకుర్తి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజలకు సకాలంలో తాగునీరు అందించాలని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ కలికోట రామ్‌మోహనచారి అన్నారు. సోమవారం జయ్యారంలో గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టేవారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని, మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలకు మరమ్మతు చేపట్టాలని సూచించారు. ఎంపీఓ ఉప్పు సుదర్శన్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గాజుల ప్రసాద్ గౌడ్, కార్యదర్శి పెండ్లి సాయిచరణ్‌రెడ్డి, కారోబార్ బద్దపురి శంకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠకు తరలిరండి

కళ్యాణ్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నిర్మించిన రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరావాలని గౌడ సంఘం నాయకులు మేరుగు హన్మంతుగౌడ్, బాలసాని స్వామిగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2, 3, 4 తేదీల్లో ్రలయంలో జరిగే కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని, 21, 22, 23 తేదీల్లో కల్యాణం, బోనాల కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరవుతారన్నారు. విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభించి నిత్య పూజలు, మూడు రోజుల పాటు సహపంక్తి భోజనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొక్క రాజయ్య, శ్రీనివాస్, కోట రవి, పొన్నం అంజయ్య, సురేందర్, కోడూరి రవి, జనార్దన్ (లడ్డు), ఆరెల్లి పోషం, విజయ్‌కుమార్, గున్నాల శ్రీధర్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ముత్తారం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాల ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మెట్టు హసిని మలేషియా క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. మలేషియాలో నిర్వహించే క్రికెట్ పోటీలకు హసిని వెళ్ళనున్నారు. ప్రిన్సిపాల్ సంతోష్ తో పాటు ఆధ్యాపకులు కలసి హసినిని సన్మానించారు.

ఓసీపీ-5ని తనిఖీ చేసిన డైరెక్టర్(ఆపరేషన్స్)



గోదావరిఖని, మార్చి 24(ఆంధ్రజ్యోతి): డైరెక్టర్ ఆపరేషన్(ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ సోమవారం ఓసీపీ-5ని తనిఖీ చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించి సూచనలు చేశారు. షావెల్ పని స్థలాలు తనిఖీ చేశారు. ఎండాకాలంలో తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకున్నారు. గ్యాలరీలలో ఫైర్ ఆపడానికి తీసుకుంటున్న చర్యలు సమీక్షించి సూచనలు చేశారు. ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబలే, సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.



ఆర్జీ-2లో స్ట్రక్చర్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఆర్జీ-2 యాజమాన్యం సోమవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో స్ట్రక్చర్ సమావేశం నిర్వహించింది. ఏఐటీయూసీ నాయకులు డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను అఫీషియేటింగ్ జీఎం రాముడు దృష్టికి తీసుకువచ్చారు. ఫిబ్రవరిలో 22 మస్టర్లు చేసిన ఓసీపీ-3 కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇవ్వాలని, సీహెచ్‌పీలో ష్లేడే, పీహెచ్‌డీలను అవసరాల నిమిత్తం పెంచాలని డిమాండ్ చేశారు. ఫ్రీవే బిన్ లోడింగ్, కంట్రోల్ రూంలో పని చేస్తున్న కార్మికులకు, ఫేజ్-2 సీహెచ్‌పీ కన్వయర్ ఆపరేటర్లకు సీటీపీ యాక్టింగ్‌లు ఇవ్వాలని కోరారు. బేస్‌వర్క్‌షాప్‌లో టైర్ల రిపేరింగ్ షెడ్డు నిర్మించాలని, ఆటో ఎలక్ట్రికల్ సెక్షన్‌లో యాక్టింగ్ ఫోర్‌మెన్‌గా పని చేస్తున్న ఎలక్ట్రీషియన్లకు యాక్టింగ్ ఇవ్వాలని, వీకేపీ గనిలో ట్రేడ్స్‌మెన్‌కు రెస్ట్‌రూంతోపాటు ఈఅండ్ ఎం, ఫోర్‌మెన్లకు రెస్ట్‌రూం, టాయిలెట్లు నిర్మించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పోతనకాలనీ, కాలనీలో ఓపెన్ జిమ్‌ఏర్పాటు చేయాలని కోరారు. ఓసీపీ-3లో సర్వే ఆఫ్ అయిన డీజిల్ బూజర్ల స్థానంలో కొత్తవి కొనుగోలు చేయాలని, యంత్రాలకు సరైన విడిభాగాలు తెప్పించి మరమ్మత్తులు చేయించాలని కోరారు. నాయకులు రాజారత్నం, జిగురు రవీందర్, శ్యాంసన్, సాంబశివరావు, రవికుమార్, మహేందర్, అధికారులు నరసింహారావు, ఎర్రన్న, సంతోష్‌కుమార్, ధనుంజయ, అనిల్‌కుమార్, మురళీకృష్ణ, డేవిడ్, డా. మహిపాల్, పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాల అందజేత

రామగిరి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ ఏపీఏ డివిజన్ పరిధిలో పనిచేసి వివిధ కారణాలతో ఇన్వాలిడేషన్ అయిన నలుగురు డిపెండెంట్‌లకు సోమవారం కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశారు. ఏపీఏ జీఎం చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా నియమాక పత్రాలను అందజేశారు. ఆర్జీ-3 ఉపాధ్యక్షుడు కొటరవీందర్‌రెడ్డి, అధికారులు రవీందర్‌రెడ్డి, సుదర్శనం, సునీల్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిని ప్రమాదంలో పడేసిన బీఆర్‌ఎస్


గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

గోదావరిఖని, మార్చి 24(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వేలాది కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బీ జనక్ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌జీ-1 జీడీకే ఓసీ-5 గేట్ వద్ద నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, బినామీలకు బొగ్గు గనులను అప్పగించడంలో గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ప్రధాన కారణమని విమర్శించారు. అప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా, ఇప్పుడు అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. సింగరేణిలోని 25వేల మంది కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడలేని విధంగా రూ.5వేల లాభాల వాటా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైందని, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మేనేజర్‌తో పలు అంశాలపై చర్చించారు. ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహరెడ్డి, ధర్మపురి, నాయకులు వికాస్ కుమార్ యాదవ్, వడ్డేపల్లి దాస్, శంకర్ నాయక్, గండ్ర దామోదర్, గడ్డం కృష్ణ, దశరథం, సమ్మయ్య, జనగామ శ్రీనివాస్, బేటీ శ్రీనివాస్, మండ రమేష్, పుట్ట రమేష్, పాల్గొన్నారు.

సీహెచ్‌పీలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఓపెన్ కాస్ట్-3 సీహెచ్‌పీలో దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. రెండు రోజులపాటు జరగనున్న వార్షికోత్సవాల్లో భాగంగా మొదటి రోజు మండల పూజలు, చండీ వాహనం, నవగ్రహ హోమం, పూర్ణాహుతి, 108 కలశాలల అషేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆర్జీ-2 ఎస్వోటూ జీఎం రాముడు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ సెంట్రల్ సెక్రెటరీగా ఉడుత శంకర్

రామగిరి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయుసీ అనుబంధ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సెక్రటరీగా ఉడుతశంకర్‌ను నియమిస్తూ సలహా మండలి చైర్మన్ జనక్‌ప్రసాద్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా జాయింట్ సెక్రటరీగా జాగరి రజిత నియామక పత్రాన్ని ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకున్నారు.

అడవిసోమన్‌పల్లి వంతెనకు నిధులు మంజూరు

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

మంథనిరూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి-భూపాలపల్లి జిల్లా సరిహద్దు అడవిసోమన్‌పల్లి మానేరు నదిపై ప్రమాదకరంగా మారిన పిల్లర్ల జాయింట్స్ మరమ్మతు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. గత నెల 14న ఆంధ్రజ్యోతిలో ప్రమాదకరంగా అడవిసోమన్‌పల్లి వంతెన శీర్షికన కథనం ప్రచురితమైంది. వంతెనపై 25 పిల్లర్ జాయింట్స్ ఉండగా ప్రమాదకరంగా ఉన్న వాటికి మరమ్మతుకు రూ.43 లక్షలు మంజూరైనట్లు జేఈ సాయితేజరెడ్డి తెలిపారు. దీంతో పనులు ప్రారంభించారు. సకాలంలో మరమ్మతు పనులు పూర్తి చేసి వాహనదారులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా చిరుతల రామాయణం


పట్టాభిషేకంలో పాల్గొన్న గ్రామస్థులు

పెద్దపల్లి రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కాపులపల్లిలో సోమవారం చిరుతల రామాయణ భక్త బృందం ఆధ్వరంలో రాములవారి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈనెల 19న ప్రారంభమైన రామయణం ఘట్టం ఐదు రోజులపాటు నిర్వహించి రామకల్యాణాన్ని నిర్వహించారు. మూడు రోజులుగా రామాయణంలోని వివిధ ఘట్టాలతో గ్రామస్థులు పాత్రదారులుగా నిర్వహించగా ఆదివారం రావణవధ యుద్ధఖండ జరుగగా రావణవధతో చిరుతల రామాయణం ముగిసింది. చివరికి శ్రీరామచంద్రుడు, సీతమ్మ కల్యాణం నిర్వహించగా పట్టాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. చిరుతల రామాయణం గురువుగా కొమురయ్య వ్యవహరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వంట సామగ్రి పంపిణీ

రామగిరి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. చాలా కాలంగా వంటపాత్రలు కావాలని నిర్వాహకుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం అందజేసిన వంట పాత్రలను ఎంఈవో కొంరయ్య చేతుల మీదుగా పాఠశాలలకు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తపింజర పామును హతమార్చిన కూలీలు

రామగిరి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరిఖిల్లా సమీపంలో రక్తపింజర పాము సోమవారం ఉపాధిహామీ కూలీలు హతమార్చారు. ఖిల్లా సమీపంలో కూలీలు పనులకు వెళ్లారు. వీరు పనిచేస్తున్న స్థలానికి సమీపంలో పాము అగుపించడంతో చంపేశారు. సుమారు పది ఫీట్ల పొడవు ఉంటుందని పేర్కొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఈవో

రామగిరి, మార్చి 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సెంటినరీ కాలనీ వాణి పాఠశాల పదో తరగతి సెంటర్‌ను సోమవారం జిల్లా విద్యాధికారి మాధవిలత తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుతోపాటు తీసుకుంటున్న చర్యలను ఎంఈవో కొంరయ్యను అడిగి తెలుసుకున్నారు.

ఈశ్వరకృప వృద్ధాశ్రమ వార్షికోత్సవం


నిర్వాహకులకు ప్రశంసాపత్రం ఇస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే

యైటింక్లయిన్‌కాలనీ, మార్చి 24(ఆంధ్రజ్యోతి): వీర్లపల్లెలోని ఈశ్వరకృప ద్వితీయ వార్షికోత్సవం సోమవారం ఆశ్రమ ఆవరణలో ఘనంగా జరిగింది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు సోమారపు సత్యనారాయణ, కోరుకంటి చందర్‌లు పాల్గొన్నారు. రెండేళ్ళుగా వృద్ధాశ్రం నిర్వహిస్తున్న నిర్వాహకు లను అతిథులు అభినందించారు. 25 మంది వృద్ధులను చేరదీసి వారికి సౌకర్యాలు కల్పిస్తూ, వైద్య సదుపాయం అందుబాటులో ఉండేలా శ్రద్ధ చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు పీటీ స్వామి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, సానా రామకృష్ణారెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, ప్రమీలదేవి, మురళీధర్‌రావు, మురళీధర శాస్త్రి, ఈసంపల్లి వెంకన్న, లింగమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

కమాన్‌పూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గుండారం గ్రామంలో లక్ష్మీభూలక్ష్మి సమేత బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు శేషం కిష్టయ్య, శేషం సురేష్‌ల వేదమంత్రోచ్ఛరణల మధ్య అభిషేకాలు, హోమాలు, నిర్వహించారు. మహిళలు అమ్మవార్లకు ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

చంపేస్తామని బెదిరిస్తున్న 'రియల్' మాఫియా

హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ


మాట్లాడుతున్న సత్యనారాయణ

మంథని, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మంథనికి చెందిన రియల్ మాఫియా తనను చంపేస్తామని బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయవాది, మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సత్యనారాయణ వెల్లడించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంథని ప్రతిపక్ష పార్టీకి చెందిన రియల్ ఎస్టేట్ మాఫియా 6 నెలలుగా తనను చంపేస్తామని బెదిరిస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెడుతున్నారని ఆరోపించారు. భూపాలపల్లిలో హత్యకు గురైన రాజలింగ మూర్తి తరహాలోనే తనను టార్గెట్ చేసి పోస్టులు పెడుతున్నారని, వీరి నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడుకోవటానికి ఫిర్యాదు చేశానని, కోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం వేశానని, ఇందులో కొన్నింటిలో రియల్ మాఫియాకు చెందిన వారు డెవలప్ చేస్తున్నారని, వారి నుంచి తనకు ప్రాణ భయం ఉందన్నారు. తనపై, తన కుటుంబ సభ్యులకు ఎలాంటి హానీ జరిగిన స్థానిక యంత్రాంగంతోపాటు మాఫియాకు సహకరిస్తున్న మరో పంది మంది వ్యక్తులదే బాధ్యత అన్నారు.

మెజీషియన్ హరికి ఉగాది పురస్కారం

కోల్‌సిటీటౌన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గోదావరిఖనికి చెందిన ఇందజాలికుడు హరి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం మార్కండేయకాలనీలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ అందజేశారు.